రైతే దేశానికి ఆధారం
వ్యవసాయమే భరతవ్రతి బాటతీ

రైతు బలం... దేశం బలం

ఆదిత

వ్యవసాయ పత్రిక

(టీ మీడియా అనుబంధం)

తెలుగు రాష్ట్రాల
రైతన్నల కోసం...
రైతన్నల గొంతుక

• సంపుటి : 01
• సంచిక : 02
• తేది : 10-09-2026 గురువారం
• పేజీలు : 08
• విలువ : రూ. 5/-

అన్నదాత సుఖీభవ
జై జై రైతు
జై జై జవాన్
జై కిసాన్

వ్యవసాయ సమాచారం | పంటల సలహాలు | వాతావరణ సమాచారం | రైతు పథకాలు | పశుసంవర్ధకము | మార్కెట్ ధరలు

Published From : Hyderabad, Telangana
www.tmedia.in | info@tmedia.in

రైతు సంక్షేమం | వ్యవసాయం అభివృద్ధి | గ్రామీణ ప్రగతి | ఆహార భద్రత | సమృద్ధి భారత్

Follow Us :

2026 సెప్టెంబర్ 10, గురువారం | తెలుగు రాష్ట్రాల రైతన్నల అందరి పక్షాన | సంపుటి : 01 | సంచిక : 02 | పేజీలు : 08 | విలువ : రూ. 5/-

మత్స్య రంగంలో కీలక ఆవిష్కరణ



దేశ మత్స్య రంగంలో మరో కీలక ఆవిష్కరణ జరిగింది. సముద్రపు చేపలను తాకకుండానే వాటి పొడవు, వెడల్పులను కచ్చితంగా కొలవడానికి సహాయపడే ఒక వినూత్న మొబైల్ యాప్‌ను కేరళలోని కొచ్చిలో ఉన్న సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (CMFRI) అభివృద్ధి చేసింది. ఈ యాప్‌కు **"మత్స్యమేట్రి"** అని పేరు పెట్టింది. ఈ యాప్ సముద్ర మత్స్య రంగంలో శాస్త్రీయ పరిశోధన, డేటా సేకరణలో ఒక పెద్ద ముందడుగు అవుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

మత్స్యమేట్రి మొబైల్ యాప్ ఎలా పనిచేస్తుంది?

శాస్త్రీయ పరిశోధన, డేటా సేకరణకు యాప్‌ను సీఎంఎఫ్ఆర్ఐలోని సీనియర్ సైంటిస్ట్, ఐసీఎఆర్ నేషనల్ ఫెలో అయిన డాక్టర్ ఎల్లో పర్టీస్ అభివృద్ధి చేశారు. చేపల నిల్వలను కచ్చితంగా కొలవడం, సముద్ర పరిశోధన కోసం డేటా సేకరణను మరింత సమర్థవంతంగా చేయడమే లక్ష్యం. యాప్‌ను ఓపెన్ చేసి స్మార్ట్‌ఫోన్ కెమెరాను చేప వైపు షట్టుకుంటే సరిపోతుంది. వెంటనే చేప కొలతలు తెలిసిపోతాయి. ఆగ్మెంటెడ్ రియాలిటీ టెక్నాలజీని ఉపయోగించే ఎఆర్ కోర్ సపోర్ట్ ఉన్న ఆండ్రాయిడ్ ఫోన్‌లలో ఈ యాప్ పనిచేస్తుంది.

చేప వైపు ఫోన్ కెమెరాను పెట్టినప్పుడు...

స్క్రీన్‌పై ఒక ప్రత్యేక కొలత గైడ్ కనిపిస్తుంది. దాన్ని ఉపయోగించి చేప పొడవు, వెడల్పులను కచ్చితంగా కొలవచ్చు. ఒకే జాతికి చెందిన అనేక చేపల కొలతలను ఒకే సమూనా సేకరణ సమయంలో యాప్‌లో నమోదు చేయవచ్చు. సేకరించిన సమాచారం ఆటోమేటిక్‌గా వేరు అయి భవిష్యత్ శాస్త్రీయ అధ్యయనాల కోసం డిజిటల్‌గా స్టోర్ అవుతుంది. చేపల పరిమాణం, వయసు మధ్య సంబంధాన్ని అర్థం చేసుకోవడానికి, వాటి పెరుగుదలను లెక్కించడానికి ఈ సమాచారం శాస్త్రవేత్తలకు ఉపయోగపడుతుంది.



సెప్టెంబర్‌లోనూ వర్షాల లోటే



సెప్టెంబర్ నెలలో వర్షాలు దేశవ్యాప్తంగా ఒకేలా ఉండే పరిస్థితి కనిపించడం లేదు. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండగా, దక్షిణ భారతదేశంలో పలు ప్రాంతాల్లో వర్షాల తీవ్రత తక్కువగానే ఉంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, కేరళలో ఐప్యటికీ వర్షపాత లోటు కనిపిప్తోంది. మరోవైపు తెలంగాణలో రానున్న రోజుల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

ఏపీలో 45 శాతం వర్షపాతం లోటు

జూన్ 1 నుంచి సెప్టెంబర్ 7 వరకు నమోదైన వర్షపాతాన్ని పరిశీలిస్తే, ఆంధ్రప్రదేశ్‌లో సాధారణం కంటే 45 శాతం తక్కువ వర్షం నమోదైంది. సెప్టెంబర్ 11 ప్రాంతంలో వాయవ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం, ఉత్తర అండ్రప్రదేశ్–దక్షిణ ఒడిశా తీరాల సమీపంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

తెలంగాణకు వరునగా వర్ష సూచన

సెప్టెంబర్ 8, 9 తేదీల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. సెప్టెంబర్ 10, 11 తేదీల్లో కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశముంది. 12 నుంచి 14 వరకు రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో వర్షాలు నమోదయ్యే అవకాశం ఉంది.



జామ తోటలో పండు ఈగ పనిపట్టే నేచురల్ ట్రాప్..



జామ సాగులో లాభదాయకమైన దిగుబడులు సాధించాలంటే నెల ఆరోగ్యం, తెగుళ్ల నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. తక్కువ ఖర్చుతో కూడిన, సహజసిద్ధమైన పద్ధతుల ద్వారా ఈ రెండు అంశాలను సమర్థవంతంగా నిర్వహించవచ్చు.

సేంద్రీయ ఎరువు తయారీ: భూసార పెంపునకు కీలకమైన అడుగు

మొక్కలు నాటిన తొలి మూడు నెలల వరకు ఎటువంటి అదనపు ఎరువులు ఇవ్వకూడదని నిపుణులు సూచిప్తున్నారు. మూడు నెలల తర్వాత ఇంటి వద్దే నాణ్యమైన సేంద్రీయ ఎరువును తయారు చేసుకోవచ్చు. పశువులు తిన్న ఆకులు లేదా ఇతర సేంద్రీయ వ్యర్థాలను పారలు పారలుగా పేర్చాలి. ప్రతి పార మధ్య జొన్నలు లేదా మొక్కజొన్న గింజలను చల్లాలి. ఈ కుప్పను సుమారు 60 రోజుల పాటు కప్పి ఉంచాలి. గింజలు ఎండిపోతే తేమ అవసరమని అర్థం. 60 రోజుల్లో టీ పొడిలా మారిన తర్వాత ఎరువు సిద్ధంగా ఉంటుంది. కాయలు కోసినప్పుడల్లా చెట్టుకు రెండు కిలోల ఎరువు అందిస్తే మొక్కకు అవసరమైన పోషకాలు లభిస్తాయి.

తక్కువ ఖర్చు • సహజ పద్ధతి • భూసారానికి మేలు

